# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

JAI BHEEM TV GROUP OF ORGANISATIONS
01. Jai Bheem Telugu Daily News paper
02. Jai Bheem Enterprises
03. Jai Bheem Outsourcing Agency
04. Jai Bheem Payback to Society
05. SC Journalist Welfare Society
06. Jai Bheem Marraige Burao
07. Jai Bheem Business Development
08. Jai Bheem TV Puraskar Award
09. Jai Bheem Chitfund
10. Jai Bheem Dhalam Sena
11. South India Journalist Union

సంపుటి - 07 | సంచిక 82 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 21, ఫిబ్రవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# 'ఏఐ' ప్రత్యేక వార్ రూం.. అవసరం !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- హైదరాబాద్ అనువైన ప్రదేశం
- ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

- లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ద మంథని సబ్ రిజిస్ట్రార్
- భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ.16,500 డిమాండ్
- ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ ద్వారా డబ్బు స్వీకరిస్తూ అరెస్ట్
- అవినీతిపై 1064కు ఫిర్యాదు చేయాలని సూచించిన ఏసీబీ



2

## రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

- ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు
- బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు
- బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు




2

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం..

2

## ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు

- ఆయనకు అవమానం జరగకూడదు: జగ్గారెడ్డి
- పరిస్థితులు అనుకూలించకపోవడంతో జీవన్ రెడ్డి ఓడిపోయారన్న జగ్గారెడ్డి
- కాంగ్రెస్ కష్టకాలంలో ఆయన పార్టీలోనే ఉంటూ పని చేశారన్న జగ్గారెడ్డి
- ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి



2



## చంద్రబాబు, కేసీఆర్‌ను మోసం చేసి రేవంత్ రెడ్డి పంచన చేరావు..

- ఖబడ్దార్ కడియం శ్రీహరి.. పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరిక
- కేసీఆర్‌పై కడియం శ్రీహరి విమర్శలు చేయడంపై పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం
- ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్‌లను మోసం చేసిన వ్యక్తి అని ఆరోపణ
- ఎమ్మెల్యే, మంత్రి పదవులు ఇచ్చి కేసీఆర్ రాజకీయ పునర్జీవం ప్రసాదించారన్న ఎమ్మెల్యే

2

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# చంద్రబాబు, కేసీఆర్‌ను మోసం చేసి రేవంత్ రెడ్డి పంచన చేరావు..

**ఖబడ్దార్ కడియం శ్రీహరి**
**పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరిక**
**కేసీఆర్‌పై కడియం శ్రీహరి విమర్శలు చేయడంపై పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం**
**ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్‌లను మోసం చేసిన వ్యక్తి అని ఆరోపణ**
**ఎమ్మెల్యే, మంత్రి పదవులు ఇచ్చి కేసీఆర్ రాజకీయ పునర్జీవం ప్రసాదించారన్న ఎమ్మెల్యే**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన విమర్శల పట్ల జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ పై కడియం శ్రీహరి చేసినవి దుర్మార్గపు వ్యాఖ్యలంటూ ఆయన తీవ్రంగా ఖండించారు. నాడు ఎన్టీఆర్, ఆ తర్వాత చంద్రబాబు, కేసీఆర్‌లను మోసం చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని ఆరోపించారు. ఈరోజు ఆయన రేవంత్ రెడ్డి పంచన చేరారని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కడియం శ్రీహరి అంటే మోసానికి పర్యాయపదమని, ఊసరవెల్లి సిగ్గుపడేలా... నమ్ముకున్న వారిని అందరినీ మోసం చేస్తూ వస్తున్న వ్యక్తి అని ఆరోపించారు. కడియం శ్రీహరికి టిక్కెట్ ఇచ్చి ఎంపీని, ఎమ్మెల్సీని, మంత్రిని చేసిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఆయనకు అన్ని రకాలుగా పదవులు ఇచ్చి కేసీఆర్ రాజకీయ పునర్జీవం ప్రసాదించారని పేర్కొన్నారు. కడియం శ్రీహరి బిడ్డకు కూడా ఎంపీ టిక్కెట్ ఇచ్చారని గుర్తు చేశారు. మొన్నటి వరకు కేసీఆర్‌ను పట్టుకుని ఊరేగిన నాయకుడు ఈరోజు కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి వంటి నీచమైన, నికృష్టమైన రాజకీయ నాయకుడు ఈ భూమ్మీద లేడని అన్నారు. కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడే కడియం శ్రీహరి రాజకీయ వ్యభిచారి అని, ఆయన రాజకీయ జీవితానికి ప్రజలు త్వరలో చరమగీతం పాడతారని హెచ్చరించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

**లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మంథని సబ్ రిజిస్ట్రార్**
**భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ.16,500 డిమాండ్**
**ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ ద్వారా డబ్బు స్వీకరిస్తూ అరెస్ట్**
**అవినీతిపై 1064కు ఫిర్యాదు చేయాలని సూచించిన ఏసీబీ**

పెద్దపల్లి, జై భీమ్ న్యూస్ :

జిల్లాలోని మంథనిలో ఓ ప్రభుత్వ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మంథని సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న కాసర్ల రాజేందర్, భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం స్వీకరిస్తుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, ఒక వ్యక్తి కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ రాజేందర్ రూ. 16,500 లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. రాజేందర్ సూచన మేరకు, బాధితుడు ఆ డబ్బును రషీద్ అనే ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్‌కు మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇస్తుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే, తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

**ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు**
**బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు**
**బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు**




హైదరాబాద్, నాంపల్లి

హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా కోర్టు సిబ్బందికి ఈరోజు బెదిరింపులు పంపారు. కోర్టు ప్రాంగణంలో బాంబు అమర్చామని, దానికి టైం కూడా సెట్ చేశామని, బాంబు పేలబోతోందని ఈమెయిల్ ద్వారా బెదిరించారు. వెంటనే కోర్టు సిబ్బంది పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా నిమిషాల వ్యవధిలోనే వారు కోర్టు వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈనెల 18వ తేదీ కూడా నాంపల్లి కోర్టుకు బంబు బెదిరింపులు వచ్చాయి. అదే రోజున కరీంనగర్, అనంతపురం, రాజమండ్రి కోర్టులకు కూడా బెదిరింపులు రావడం గమనార్హం. అయితే, ఆయా కోర్టుల్లో నిర్వహించిన తనిఖీల్లో బాంబుల ఆచూకీ లభించలేదు. ఇవన్నీ నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు.

## హైదరాబాద్‌లోని చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు

**అధిక వేడి కారణంగా స్టీమర్ పేలినట్లు ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు**
**బయటకు పరుగుతీసిన సిబ్బంది, కస్టమర్లు**
**ప్రమాదంలో ముగ్గురికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగరంలోని ఓ హోటల్లో భారీ పేలుడు సంభవించింది. అధిక వేడి కారణంగా ఇడ్లీ స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో మధ్యాహ్నం పేలుడు జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు చోటు చేసుకోవడంతో హోటల్ సిబ్బంది, కస్టమర్లు బయటకు పరుగు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు కిచెన్‌ను పరిశీలించాయి.

## 15 ఏళ్ల సమయమిచ్చినా మీరేం చేయలేరు..

**నాకు 5 నిమిషాలు ఇచ్చే దమ్ముందా?: రాజాసింగ్**
**మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారన్న రాజాసింగ్**
**ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని సవాల్**
**ఒవైసీ సోదరులపై రాజాసింగ్ ఆగ్రహం**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మజ్లిస్ పార్టీ, ఒవైసీ సోదరులపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు 15 నిమిషాలు అడిగారు, కానీ నాకు ఐదు నిమిషాల సమయం ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్ మాట్లాడుతూ, తమకు 15 నిమిషాల సమయం ఇస్తే హిందువులు లేకుండా చేస్తానని అన్నారని మండిపడ్డారు. 15 నిమిషాలు కాదు 15 గంటలు, 15 రోజులు, 15 నెలలు అవసరమైతే 15 సంవత్సరాలు ఇచ్చినా మీరేం చేయలేరని అన్నారు. మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారు మీరేం చేస్తారని మండిపడ్డారు. కానీ తమకు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని అన్నారు. తాను ఎక్కడకు రావాలో చెప్పాలని అన్నారు. నీ ప్రాంతానికి రావాలా, నీ ఇంటికి రావాలా, ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని అన్నారు. తనకు కత్తి, తుపాకీ ఏదీ వద్దని వ్యాఖ్యానించారు.

## అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు..

**తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి**
**'రెడ్డి', 'రావు' ఎవరైనా తమ వద్దకే రావాలన్న అక్బరుద్దీన్ ఒవైసీ**
**అక్బరుద్దీన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపాటు**
**ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులు ఏకమవుతున్నారన్న రాకేశ్ రెడ్డి**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

'రెడ్డి', 'రావు' ఎవరైనా తమ కాళ్ల వద్దకు రావాల్సిందేనని ఇటీవల మజ్లిస్ పార్టీ శాసన సభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై బీజేపీ శాసన సభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. అక్బరుద్దీన్ హిందువుల పట్ల హీనంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల కారణంగా చాలామంది కులాలుగా విడిపోయారని, ఇది మజ్లిస్ పార్టీకి చులకన అయిందని అన్నారు. కానీ ఇప్పుడు తామంతా కులాలను మరిచిపోయి హిందువులుగా మారుతున్నామని అన్నారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులంతా ఏకమవుతున్నారని అన్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అలాంటి విమర్శలు చేస్తే చీము నెత్తురు లేని హిందువులకు తెలిసి వస్తుందని అన్నారు. హిందువులు పాములు అని అక్బరుద్దీన్ విమర్శలు గుప్పించారని, అదే నిజమైతే మీరు మూడు కోట్ల నుంచి 20 కోట్లకు వచ్చేవారా? అని నిలదీశారు. అసలైనా పాములు ఒవైసీ లాంటివారేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అక్కడ హిందువులను పాములై కరుస్తున్నారని రాకేశ్ రెడ్డి అన్నారు. ఒవైసీ సోదరులు ఎప్పుడూ హిందువులకు, హిందుత్వానికి వ్యతిరేకంగా ఉంటారని ఆరోపించారు. కొన్ని రోజుల క్రితం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రెడ్డి అయినా, రావు అయినా తమ వద్దకు రావాల్సిందేనని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రుల వద్దకు మేం వెళ్లమని, వారే మా వద్దకు వస్తారని అన్నారు. పనులు కావాలన్నా, సీఎం కావాలన్నా మా మద్దతు ఉండాల్సిందే అన్నారు. ఒవైసీల మద్దతు లేకుండా రాజకీయాలు చేయడం సాధ్యం కాదని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి తమ పార్టీకే ఉందని అన్నారు.

## ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు

**ఆయనకు అవమానం జరగకూడదు: జగ్గారెడ్డి**
**పరిస్థితులు అనుకూలించకపోవడంతో జీవన్ రెడ్డి ఓడిపోయారన్న జగ్గారెడ్డి**
**కాంగ్రెస్ కష్టకాలంలో ఆయన పార్టీలోనే ఉంటూ పని చేశారన్న జగ్గారెడ్డి**
**ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి**

జగిత్యాల, జై భీమ్ న్యూస్

జగిత్యాలలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి రాజకీయంగా ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీలోనే కొనసాగారని, అలాంటి నాయకుడికి పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా టిక్కెట్లు ఇచ్చి పార్టీ ఆయనను ప్రోత్సహించిందని, కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఆయన ఓడిపోయారని అన్నారు. కానీ ఆయన ఎప్పుడూ పార్టీ గీతను దాటలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా జీవన్ రెడ్డి పార్టీలోనే కొనసాగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతానని అన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని అన్నారు. కాగా, తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ పదవీకాలం వచ్చే ఏప్రిల్ నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 16న తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరేందుకు జగ్గారెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీకి చెందిన మరో సీనియర్ నేత వి.హనుమంతరావు కూడా తనకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటికే అధిష్ఠానానికి లేఖ రాశారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం..


**ఛార్జ్‌షీట్ వెనక్కి పంపిన నాంపల్లి కోర్టు**
**అల్లు అర్జున్ సహా 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు**
**సాంకేతిక లోపాలను గుర్తించిన నాంపల్లి కోర్టు**
**హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌లు, సీడీలను జత చేయకపోవడంతో వెనక్కి పంపిన కోర్టు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మరోసారి కీలక పరిణామం చోటు చేసుకుంది. చిక్కడపల్లి పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్‌షీట్‌ను నాంపల్లి కోర్టు వెనక్కి పంపించింది. దీనిని వెనక్కి పంపించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ కేసులో అల్లు అర్జున్ సహా 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే ఛార్జ్‌షీట్‌లో నాంపల్లి కోర్టు సాంకేతిక లోపాలను గుర్తించింది. ఎవిడెన్స్ మెటీరియల్ సమగ్రంగా లేదని, సాక్ష్యాలకు సంబంధించిన హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌లు, సీడీలను జతచేయకపోవడంతో కోర్టు ఛార్జ్‌షీట్‌ను వెనక్కి పంపించింది. ఎలాంటి లోపాలు లేకుండా ఫార్మాట్ ప్రకారం, ఛార్జ్‌షీట్‌లో పొందుపరిచిన అన్నింటికి ఆధారాలతో మరోసారి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని చిక్కడపల్లి పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. గతంలో రెండుసార్లు కూడా ఛార్జ్‌షీట్‌లో సాంకేతిక కారణాలు చూపిస్తూ కోర్టు వెనక్కి పంపించింది.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్





**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ముందుగా వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా వేగవంతంగా విచారణ పూర్తి చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బంది పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఆస్తి నేరాలు వంటి అంశాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించే దిశగా పని చేయాలన్నారు. అలాగే ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని, నేరస్తులపై మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో పని చేస్తూ, ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీస్ వ్యవస్థ ముందుకు సాగాలని తెలిపారు. గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల సమయంలో పోలీస్ యంత్రాంగం ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను అభినందించారు. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధత, క్రమశిక్షణతో టీమ్ వర్క్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చివరగా ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను గుర్తించి, ప్రజల భద్రతే లక్ష్యంగా పని చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, డి సి ఆర్ బి డీఎస్పీ జానయ్య, ఏ. ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్.ఐ లు, ఆర్ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.70,000 కోట్ల పన్నులు ఎగ్గొట్టిన రెస్టారెంట్లు.. హైదరాబాద్‌లో బయటపడ్డ స్కాం



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ రెస్టారెంట్ల నుంచి మొదలైన తనిఖీ.. జాతీయ స్థాయి వరకు వెళ్లింది. రెస్టారెంట్లు తమ బిల్లింగ్ కోసం దేశవ్యాప్తంగా ఒక ప్రముఖ సంస్థకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉపయోగిస్తున్నారు. అయితే, దీనిలోని లోపాల్ని ఆధారం చేసుకుని, సాఫ్ట్‌వేర్ దుర్వినియోగం చేస్తూ బిల్లుల్ని తక్కువగా చూపుతున్నారు. యూపీఐ, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు వంటి వాటి ద్వారా చేసే చెల్లింపుల్ని మాత్రమే లెక్కల్లో చూపుతున్నారు. కానీ, క్యాష్ ద్వారా జరిగే బిల్లుల్ని డిలీట్ చేస్తున్నారు. దీంతో ఆ రెస్టారెంట్లలో తక్కువ వ్యాపారం జరిగినట్లు చూపించి, ప్రభుత్వానికి పన్నులు కూడా తక్కువగానే కడుతున్నారు. కొన్నిసార్లు అసలు బిల్లులే రాలేదని కూడా చూపుతున్నారు.దేశంలోని 1.77 లక్షల రెస్టారెంట్లకు సంబంధించిన బిల్లుల సాఫ్ట్‌వేర్‌ను పరిశీలించి అధికారులు ఈ విషయం చెబుతున్నారు. దొంగ బిల్లులకు కారణమైన సాఫ్ట్‌వేర్‌ను 10 శాతం కంపెనీలు వాడుతున్నాయి. వీటికి సంబంధించి 60 టీబీ డాటాను అధునాతన టెక్నాలజీ, ఏఐ ద్వారా పరిశీలించారు.

## త్వరలో 22 రాష్ట్రాల్లో 'సర్'.. సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**


నిజమైన ఓటర్లను గుర్తించేందుకు, అర్హతలేని, అక్రమ ఓట్లను తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ వంటి రాష్ట్రాల్లో 'సర్'ను పూర్తి చేసింది సీఈసీ. ఇప్పుడు మిగతా రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా 'సర్' చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో తెలంగాణ కూడా ఉంది. ఇప్పటికే కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతోపాటు మిగిలిన రాష్ట్రాల్లోనూ 'సర్' నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్త 'సర్' మొదలవుతుంది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో కొనసాగుతోంది. బిహార్‌లో ముగింపు దశకు చేరుకుంది. ఢిల్లీ, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లదాఖ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా అండ్ నగర్ హవేలి, డామన్ అండ్ డియులో ఏప్రిల్ నుంచి 'సర్' చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

## ములుకనూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

### ప్రజలు వినియోగించుకోవాలని డీఎంహెచ్ఓ అప్పయ్య విజ్ఞప్తి

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, స్నేహ శబరిష్ సూచనలతో భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో (రైతు వేదిక సమీపంలో) 21 ఫిబ్రవరి 2026 శనివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుంది. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, జనగాం నుండి ఎనిమిది విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు హాజరై సేవలందించనున్నారు. జనరల్ మెడిసిన్, ఎముకల వైద్యం, స్త్రీరోగ విభాగం, చర్మవ్యాధులు, కంటి, చెవి--ముక్కు--గొంతు (ఈ.ఎన్.టి), పిల్లల వైద్యం, శస్త్రచికిత్స వంటి విభాగాల నిపుణులు రోగులను పరిశీలించనున్నారు. అవసరమైన పరీక్షలు, మందులు ఉచితంగా అందించనున్నట్లు అధికారులు తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని డీఎంహెచ్ఓ అప్పయ్య విజ్ఞప్తి చేశారు.



## వరంగల్‌లో గుర్తుతెలియని మహిళ మృతి

### అనారోగ్యంతో కుప్పకూలి..
### ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన మహిళ



**వరంగల్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని కాశిబుగ్గ మునిసిపల్ సర్కిల్ కార్యాలయం సమీపంలో గత మూడు నాలుగు నెలలుగా బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 18, 2026 సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఆమె అకస్మాత్తుగా అనారోగ్యంతో కుప్పకూలింది. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ సిబ్బంది చేరుకుని ఆమెను మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎంజీఎం) కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఫిబ్రవరి 19 ఉదయం సుమారు 8:30 గంటలకు ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతురాలు సుమారు ఐదు అడుగుల ఎత్తు కలిగి ఉండి, ఆరెంజ్ రంగు నైటీ ధరించి ఉండేది. మగవారిలా చిన్న హెయిర్ కటింగ్ కలిగి ఉండటం ప్రత్యేక గుర్తుగా పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి మార్చురీ గదికి తరలించారు. ఈ మహిళను ఎవరైనా గుర్తించిన వారు వెంటనే ఇంతేజర్గంజ్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు పోలీస్ స్టేషన్ సెల్ 8712685007, ఎస్ఐ తేజా 8712552342 పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


## బ్యాడ్మింటన్‌లో వరంగల్ ఏసీపీల జోడీకి స్వర్ణ కిరీటం

**హైద్రాబాద్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ కమిషనరేట్ అధికారులు ప్రతిభ చాటుతూ గర్వకారణంగా నిలిచారు. 55 ఏళ్ల గెజిటెడ్ అధికారుల బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ జోడీ అద్భుత సమన్వయం, పట్టుదలతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. టోర్నమెంట్ ప్రారంభం నుంచే ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగిన ఈ జోడీ, ప్రతి మ్యాచ్‌లోనూ సమర్థవంతమైన ఆటతీరును ప్రదర్శించింది. క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ దశల్లో ప్రత్యర్థులపై ఆధిపత్యం చాటుతూ ఫైనల్‌కు చేరుకున్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఉత్కంఠభరిత పోరాటం జరిగినప్పటికీ, చురుకైన కదలికలు, ఖచ్చితమైన స్మాష్‌లు, సమయోచిత డ్రాప్ షాట్‌లతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. విధుల ఒత్తిడిని పక్కనబెట్టి క్రమం తప్పకుండా సాధన చేయడం, జట్టు భావనతో ఆడటం తమ విజయానికి మూలకారణమని విజేతలు పేర్కొన్నారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ క్రీడల్లోనూ రాణించడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు అభినందించారు. ఈ స్పోర్ట్స్ మీట్ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు నిర్వహించబడుతోంది. వరంగల్ కమిషనరేట్ తరపున ఈ విజయంతో సహచరుల్లో ఉత్సాహం నెలకొంది. విజేతలకు ఉన్నతాధికారులు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 122 ఏండ్ల తర్వాత తెరుచుకోనున్న 'కోణార్క్' గర్భ గుడి




**(ఒడిశా జై భీమ్ న్యూస్)**

ఒడిశాలోని 13వ శతాబ్దపు కోణార్క్ సూర్య దేవాలయ గర్భ గుడిలోకి త్వరలో భక్తులు ప్రవేశించే అవకాశం రానున్నది. ప్రస్తుతం ఆ స్థలం ఇసుకతో నిండి ఉంది. దాన్ని ఇప్పుడు తొలగిస్తున్నారు. ఆలయం వెనుక ఉన్న 15 అడుగుల ఎత్తయిన గోడ కూలిపోకుండా నిరోధించడానికి బ్రిటిష్ పాలకులు 1903-04లో గర్భ గుడిని వేల టన్నుల ఇసుకతో నింపారు. జగ్‌మోహన్ హాల్‌గా పిలిచే ఈ ప్రాంతంలోకి శతాబ్దం పాటు ఎవరూ ప్రవేశించలేదు. తాజాగా భారత పురావస్తు శాఖ, ఐఐటీ మద్రాస్ నిపుణులతో కూడిన బృందం ఈ ఇసుకను తొలగించే పని చేపట్టింది. మొత్తం ఇసుకను తరలించడానికి మూడు నెలలు పడుతుందని ఓ పురావస్తు శాఖ అధికారి తెలిపారు. ఇసుకను తరలించిన తర్వాత లోపలి గోడల పటిష్ఠతను పరిశీలించి గుడి పునర్ నిర్మాణంపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

## మైనార్టీ యువతకు ఆర్థిక చేయూత -- 2025--26కి దరఖాస్తులు ప్రారంభం

### టీజీఎంఎఫ్‌సీ ఆధ్వర్యంలో ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ అమలు

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ – హనుమకొండ

తేది : 20-02-2026

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (TGMFC) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ పథకం (Economic Support Scheme) క్రింద రెండు ముఖ్యమైన పథకాలను 2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి తీసుకువచ్చినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి, హనుమకొండ – శ్రీ కె.ఎ.గౌస్ హైదర్ గారు తెలిపారు.

1) తుర్కా కాశా ముస్లిం వర్గానికి టూల్‌కిట్లు & జనరేటర్ల పంపిణీ

రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన పేద టర్కా కాశా ముస్లిం వర్గానికి చెందిన లబ్ధిదారుల పునరావాసం, జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుంది. ప్రతి లబ్ధిదారుడికి రూ.60,000/- చొప్పున, రూ.10,000/- విలువైన టూల్‌కిట్ మరియు రూ.50,000/- విలువైన జనరేటర్ ను 100% సబ్సిడీతో ఒకసారి అందించబడుతుంది.

2) మైనారిటీ యువతకు ఈ-స్కూటర్ల పంపిణీ (పైలట్ ప్రాజెక్ట్)

మైనారిటీ యువత (పురుషులు) ఆర్థికంగా బలోపేతం కావడానికి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ-స్కూటర్ల పంపిణీ పథకం అమలులో ఉంది. ఈ పథకంలో ఈ-స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు రూ.1.50 లక్షలు కాగా, అందులో 80% సబ్సిడీ (రూ.1.20 లక్షలు) ప్రభుత్వం అందిస్తుంది. మిగిలిన 20% (రూ.30,000/-) లబ్ధిదారుడి వాటాగా ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులను ఉబర్ / రాపిడో / ఓలా వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుల వివరాలు

ఈ రెండు పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు

తేది: 20-02-2026 ఉదయం 10:30 గంటల నుండి తేది: 01-03-2026 రాత్రి 11:59 గంటల వరకు

TGOBMMS వెబ్‌సైట్ : http://tsobmms.cgg.gov.in లో స్వీకరించబడతాయి.

| టూల్‌కిట్లు & జనరేటర్లు | ఈ-స్కూటర్లు |
| --- | --- |
| తుర్కా కాశా ముస్లిం కమ్యూనిటీ సర్టిఫికేట్ | మైనారిటీ కమ్యూనిటీ సర్టిఫికేట్. |
| ఆధార్ కార్డు మరియు ఆహార భద్రత కార్డు) రేషన్ కార్డు(లను చిరునామా ఆధారంగా తప్పనిసరిగా సమర్పించాలి. | ఆధార్ కార్డు మరియు ఆహార భద్రత కార్డు) రేషన్ కార్డు(లను చిరునామా ఆధారంగా తప్పనిసరిగా సమర్పించాలి. |
| దరఖాస్తుదారుని వయస్సు 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలి | దరఖాస్తుదారుని వయస్సు 21 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండాలి. |
| గత 5 సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్) TGMFC) ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా ఉండాలి | దరఖాస్తుదారు కనీస విద్యార్హతగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, దరఖాస్తుదారుని డ్రైవింగ్ లైసెన్సు (Zero Cases), PAN Card మరియు గత 5 సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్) TGMFC) ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా ఉండాలి |

ఈ అవకాశాన్ని హనుమకొండ జిల్లాలోని అర్హులైన తుర్కా కాశా ముస్లిం మరియు మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి శ్రీ కె.ఎ.గౌస్ హైదర్ గారు విజ్ఞప్తి చేయడం జరిగినది.

జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి,
హనుమకొండ జిల్లా

రాష్ట్రంలోని మైనార్టీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీ ఎం.ఎఫ్.సి) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద 2025--26 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ మైనార్టీ యువతకు చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించేందుకు ఆర్థిక మద్దతు అందించనున్నారు. చిన్న వ్యాపారాల కోసం రూ.60,000 వరకు యూనిట్ ఖర్చుపై 100శాతం సబ్సిడీ అందించబడుతుంది. ఇందులో రూ.50,000 గ్రాంట్‌గా, రూ.10,000 లబ్ధిదారుల వాటాగా ఉండనుంది. అలాగే బ్యాంకు లింక్డ్ స్వయం ఉపాధి యూనిట్లకు గరిష్టంగా రూ.1.50 లక్షల యూనిట్ ఖర్చుపై 80శాతం (రూ.1.20 లక్షలు) సబ్సిడీగా, మిగిలిన 20శాతం (రూ.30,000) లబ్ధిదారుల వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. అర్హతల పరంగా అభ్యర్థుల వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. స్వయం ఉపాధి యూనిట్లకు గరిష్ట వయస్సు 40 సంవత్సరాలు. కుటుంబ ఆదాయం ప్రభుత్వ నిర్దేశిత పరిమితిలో ఉండాలి. గత ఐదేళ్లలో టీజీ ఎం.ఎఫ్.సి ద్వారా ఆర్థిక సహాయం పొందకూడదు. బ్యాంకు డిఫాల్టర్ కాకూడదు, క్రిమినల్ కేసులు లేకుండా ఉండాలి. పాన్ కార్డు తప్పనిసరి. దరఖాస్తులు ఫిబ్రవరి 20, 2026 ఉదయం 10:30 గంటల నుండి మార్చి 1, 2026 రాత్రి 11:59 గంటల వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించబడతాయి. అభ్యర్థులు టీజీ ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హులైన మైనార్టీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో ఆర్థికంగా ఎదగాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజ్ఞప్తి చేశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

## వరి సాగులో శక్తి వినియోగంపై విశ్లేషణాత్మక అధ్యయనం

**కేయూ పరిశోధకురాలు జన్నరపు దేవక్క డాక్టరేట్**

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకురాలు జన్నరపు దేవక్కకు డాక్టరేట్ పట్టా లభించింది. విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్ కట్ల అధికారికంగా డాక్టరేట్ ప్రకటించారు. జన్నరపు దేవక్క "ఎనర్జీ రిక్విరట?మెంట్ అండ్ ఎనర్జీ ఎఫిషియేన్సీ ఇన్ పడి కల్టివ్షన్ -- ఎ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ " అనే ప్రాధాన్యమైన అంశంపై తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధనను అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు బి. సురేష్ లాల్ పర్యవేక్షణలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు ప్రధాన పంటగా కొనసాగుతున్న నేపథ్యంలో, శక్తి అవసరాలు, యంత్రాల వినియోగం, ఇంధన వినియోగ వ్యయం, శక్తి సామర్థ్య మెరుగుదల వంటి అంశాలను ఈ పరిశోధనలో సమగ్రంగా విశ్లేషించారు. వ్యవసాయ రంగంలో ఖర్చులను తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచే మార్గాలను సూచిస్తూ ఈ అధ్యయనం రూపొందించబడినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. రైతులకు శక్తి వినియోగంలో సమర్థత పెంపు ద్వారా ఆర్థిక లాభాలు సాధించవచ్చని పరిశోధనలో స్పష్టం చేసినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన జన్నరపు దేవక్క సాధించిన ఈ విజయంపై విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, సహ పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి ఉన్నత విద్యలో విశిష్ట స్థానం సంపాదించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ పరిశోధన వ్యవసాయ విధాన రూపకల్పనలోనూ, శక్తి వినియోగ సమర్థత పెంపులోనూ ఉపయుక్తంగా నిలుస్తుందని అర్థశాస్త్ర విభాగం అభిప్రాయపడింది.

# మేడారం జాతర వైభవంపై విశిష్ట గ్రంథావిష్కరణ

**"గాడ్డెస్ అఫ్ ఫోక్" పుస్తకాన్ని మంత్రి డా. డి. అనసూయ విడుదల**

**యునెస్కో గుర్తింపుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన**

**హైద్రాబాద్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



ఆదివాసీ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సమ్మక్క సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో రూపొందించిన "గాడ్డెస్ అఫ్ ఫోక్" అనే విశిష్ట గ్రంథాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెలువడిన ఈ గ్రంథావిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని జె ఫోలే ప్రజా భవన్ లో ఘనంగా జరిగింది. ఈ గ్రంథాన్ని ప్రముఖ సినీ దర్శకుడు, కళాభిమానిగా పేరొందిన బి నర్సింగ్ రావు అరుదైన ఫోటోలు, చారిత్రక వివరాలతో సమకూర్చారు. మేడారం జాతర ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతి, సంప్రదాయ ఆచారాలు, విశ్వాసాల నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పుస్తకాన్ని రూపొందించామని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బి.పి. ఆచార్య, బి.వి. పాపారావు, రిటైర్డ్ ఎన్ఐటీ ప్రొఫెసర్ పాండురంగారావు, కె. శ్రీధర్, రిటైర్డ్ డీజీపీ ఎం. రతన్ తదితరులు హాజరయ్యారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన సమ్మేళనంగా గుర్తింపు పొందిందని వారు పేర్కొన్నారు. మంత్రి డా. డి. అనసూయ మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జాతర దేశ విదేశాల నుంచి కోట్లాది భక్తులను ఆకర్షిస్తోందని, ఇది కేవలం పండుగ మాత్రమే కాక గిరిజన సంస్కృతికి జీవంతమైన ప్రతిరూపమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె యూనిస్కో పరిధిలో అమూర్త సాంస్కృతిక వారసత్వంగా జాతరకు గుర్తింపు పొందేలా అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్‌కు సూచించారు. దీనివల్ల మేడారం జాతరకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. పుస్తకం ద్వారా మేడారం జాతర చరిత్ర, సంప్రదాయాలు, గిరిజన వీరగాథలు భవిష్యత్ తరాలకు అందుతాయని, ఇది పరిశోధకులకు, చరిత్రకారులకు ఉపయోగకరమైన ఆధార గ్రంథంగా నిలుస్తుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమం ముగింపులో అతిథులను సత్కరించి, మేడారం జాతర మహిమను ప్రపంచవ్యాప్తంగా చాటేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## భీమదేవరపల్లిలో 21న ఉచిత మెగా వైద్య శిబిరం



**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనలతో భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ (రైతు వేదిక సమీపంలో)లో ఫిబ్రవరి 21, శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. అప్పయ్య తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ జనగాంకు చెందిన ఎనిమిది విభాగాల స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని సేవలందించనున్నారు. జనరల్ మెడిసిన్, ఎముకల వైద్యం, స్త్రీరోగాలు, చర్మవ్యాధులు, కంటి, చెవి-ముక్కు-గొంతు (ఈఎన్టీ), బాల వైద్యం, శస్త్రచికిత్స విభాగాలకు చెందిన నిపుణులు రోగులను పరీక్షించి అవసరమైన చికిత్స అందించనున్నారు. అలాగే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వైద్య సేవలు పొందాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.

## వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ క్రికెట్ టోర్నమెంట్‌కు టీ-షర్ట్స్ స్పాన్సర్ చేసిన కేఆర్ దిలీప్ రాజ్

**వరంగల్, 20 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు వరంగల్ బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్‌కు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే ఆర్ దిలీప్ రాజ్ టీ-షర్ట్స్‌ను స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా దిలీప్ రాజ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలను కూడా సమానంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత తమ ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడా మైదానాలకు రావాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ సింగారపు తరుణ్, ఐనవోలు మండల యువ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్ ఫండ్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి డిమాండ్



**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ సౌత్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సిపిఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం శాఖ కార్యదర్శి చెరుపల్లి కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి చిట్ ఫండ్ యజమాన్యంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి, ఉద్యోగస్తులు తమ కుటుంబ అవసరాల కోసం చిట్ ఫండ్లలో డబ్బులు జమ చేసుకున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 5,29,500 మంది ఖాతాదారులు కిషోర్ రెడ్డి యాజమాన్యంలోని చిట్ ఫండ్ సంస్థకు కోట్ల రూపాయలు చెల్లించారని పేర్కొన్నారు. గడువు ముగిసినప్పటికీ చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరిన ఖాతాదారులను యాజమాన్యం బెదిరింపులకు గురిచేస్తోందని ఆరోపించారు. డబ్బులు అడిగితే వ్యక్తిగత దూషణలు చేయడం, చంపుతామని బెదిరించడం వంటి చర్యలు తీవ్రంగా ఖండనీయమని ఆయన అన్నారు. గతంలో కూడా ప్రైవేట్ చిట్ ఫండ్ సంస్థలు అధిక వడ్డీలు ఇస్తామని చెప్పి ప్రజల నుంచి డబ్బులు సేకరించి తిరిగి చెల్లించకుండా మోసాలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా యాజమాన్యం బాధితుల డబ్బులు తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన సిపిఎం పార్టీ ఆందోళనలకు దిగుతుందని హెచ్చరించారు.

**స్థానిక సమస్యలపై ఆగ్రహం**

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ మాట్లాడుతూ 49, 50, 30, 31, 7, 10, 9 డివిజన్లలో ఉన్న స్థానిక సమస్యలను అనేకసార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మురికివాడల్లో నివసిస్తున్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల రెవెన్యూ, మున్సిపల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శులు ఎస్.కె. లతీఫ్, దాసరపు మనోహర్, రేణిగుంట్ల చందర్, పొట్లపల్లి రాజు, తుపాకుల సుధాకర్, పల్లకొండ శ్రీకాంత్, నేతగాని భారతి, యజ్ఞం స్రవంతి, సాంబరాజు శ్వేత, ఎండి రజియా, అయితే మారుతి తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్‌లో వరంగల్‌కు స్వర్ణం!

**సైబరాబాద్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పతకాల వేట కొనసాగిస్తోంది. తెలంగాణ స్టేట్ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా సైబరాబాద్‌లో నిర్వహిస్తున్న పోటీల్లో శుక్రవారం జరిగిన టేబుల్ టెన్నిస్ ఓపెన్ కేటగిరీ పోటీల్లో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన కానిస్టేబుల్ తులసీదాస్ అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. పోటీ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన తులసీదాస్ ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. సెమీఫైనల్ మరియు ఫైనల్ మ్యాచ్‌లలో సమర్థవంతమైన సర్వీస్‌లు, వేగవంతమైన రిటర్న్‌లు, కచ్చితమైన స్మాష్‌లతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఫైనల్‌లో ప్రత్యర్థిని ఓడించి స్వర్ణ పతకాన్ని సాధించడం ద్వారా వరంగల్ కమిషనరేట్‌కు గౌరవం తీసుకువచ్చారు. విజేతను ఈ సందర్భంగా టీమ్ మేనేజర్‌తో పాటు సహచర క్రీడాకారులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ కమిషనరేట్ అధికారులు తులసీదాస్ ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ జట్టు వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.

## రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కాంస్య పతకం సాధించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హైద్రాబాద్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాల్గవ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టేబుల్ టెన్నిస్ గెజిటెడ్ అధికారుల విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కమిషనరేట్లు, జిల్లాల నుంచి పాల్గొన్న ఉన్నతాధికారుల మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోటీల్లో తన ప్రతిభను చాటుతూ ఆయన ఈ విజయాన్ని అందుకున్నారు. ఈ క్రీడా సమ్మేళనం పోలీసు అధికారుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమన్వయాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడుతోంది. టేబుల్ టెన్నిస్ పోటీల్లో గెజిటెడ్ అధికారుల విభాగం అత్యంత పోటీభరితంగా సాగింది. ప్రారంభ రౌండ్ల నుంచే అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన సన్ ప్రీత్ సింగ్ క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ దశల వరకు దూసుకెళ్లి కాంస్య పతకాన్ని సాధించడం విశేషం. పోటీల్లో ఆయన ప్రదర్శించిన చురుకుదనం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. విధుల్లో ఎంత నిబద్ధతతో ఉంటారో, క్రీడల్లోనూ అదే కట్టుదిట్టమైన శ్రమ, పట్టుదల చూపించడం ద్వారా సహచరులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది కమిషనర్‌కు అభినందనలు తెలియజేశారు. పోలీసు శాఖలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ద్వారా అధికారులు పరస్పర అనుబంధాన్ని బలోపేతం చేసుకోవడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకునే దిశగా ముందుకు సాగుతున్నారని నిర్వాహకులు తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE | సమస్యలపై సమరంగా | Jai Bheem | సామాన్యుడి ఆయుధంగా
జనరల్ న్యూస్ | శనివారం, ఫిబ్రవరి, 21, 2026


# మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలు**

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు పరిధిలోని న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బ్లాకులుగా నిర్మించిన ఇళ్ల వద్ద తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. న్యూశాయంపేటలోని ఇళ్లకు సంబంధించిన వాటర్ సప్లై పరిస్థితి, ట్యాంకుల ఏర్పాటు, ట్రయల్ రన్ నిర్వహణపై అధికారులను ప్రశ్నించారు. హనుమకొండ అంబేద్కర్ నగర్లో నివాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భవనం పైభాగంలో ఉన్న వాటర్ ట్యాంకును పరిశీలించిన కలెక్టర్, పైప్‌లైన్‌కు ఆన్-ఆఫ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నివాసులు చేసిన వినతిని గమనించి, అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీలోని రోడ్లు, డ్రైనేజీల పరిస్థితిని పరిశీలిస్తూ, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇళ్ల సముదాయంలో సరిపడా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరిస్తామని చెప్పారు. పరిశీలనలో గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ స్పెషల్ పార్టీ పోలీసుల సత్తా

**విజేతలను అభినందించిన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ పార్టీ పోలీసులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బాక్సింగ్ విభాగంలో వరంగల్ జట్టు 1 రజత పతకం, 6 కాంస్య పతకాలు గెలుచుకొని ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ తమిళ్ ఆనంద్, ఎ.ఎస్.ఐ శోభ రాణి, హనంకొండ అజయ్ కుమార్, బొక్క దేవప్రసాద్, మహేందర్ యాదవ్, హరీష్ కుమార్, సాయి కుమార్ తమ తమ విభాగాల్లో ప్రతిభ చాటుతూ పతకాలు సాధించారు. వారి కృషిని ఉన్నతాధికారులు అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించగలరని మరోసారి నిరూపించారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు, ప్రోత్సాహం అందజేస్తామని చెప్పారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వేముల, ఏసీపీ నాగయ్య, శ్రీనివాస్, ఆర్ఐ సింహాచలం శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రవి, ఆర్ఎస్ఐ శరత్ కుమార్ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

# నెక్కొండలో ఉపాధ్యాయుల గైర్హాజరు పై కఠిన చర్యలు

**ఇద్దరు టీచర్ల సస్పెన్షన్ -- స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌కు షోకాజ్ నోటీసు**

**వరంగల్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, వరంగల్ ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో విధులకు అనుమతి లేకుండా గైర్హాజరైన ఇద్దరు ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈనెల 18న ఏఎంఓ సుజన్ తేజ మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి బోధన కార్యక్రమాలు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల సందర్భంగా ఎంపీపీఎస్ అజ్మీరా మంగ్య తండా పాఠశాలలో పనిచేస్తున్న అంకం ప్రవీణ్ కుమార్ విధులకు హాజరు కాలేదని గుర్తించారు. అదేవిధంగా ఎంపీపీఎస్ గొల్లకొండ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రామారావు రవి కూడా అనుమతి లేకుండా గైర్హాజరైనట్లు తేలింది. విద్యార్థుల విద్యాభ్యాసం అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని పేర్కొంటూ, ఇద్దరు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖాధికారి తక్షణమే సస్పెండ్ చేశారు. సంబంధిత అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయబడినట్లు తెలిపారు. అదేవిధంగా, ఈ రెండు పాఠశాలలకు తక్షణ ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుల ఏర్పాట్లు చేయకపోవడంపై జెడ్పీహెచ్ఎస్ రెడ్లవాడ స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బి. సురేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయబడింది. ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణా లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏసీబీ దాడులు

**ముగ్గురు కోర్టు సిబ్బంది అరెస్ట్**




**భూపాలపల్లి, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించి ముగ్గురు కోర్టు సిబ్బందిని పట్టుకున్నారు. సర్టిఫైడ్ కాపీ ఇవ్వడానికి రూ.5,000 లంచం తీసుకుంటూ వారు ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏసీబీ వర్గాల వివరాల ప్రకారం, కోర్టులో పనిచేస్తున్న పాలకుర్తి సాయి చరణ్ (స్టెనోగ్రాఫర్), పున్నం రజిత, కొమ్ము సునీతలు సర్టిఫైడ్ కాపీ జారీ చేయడానికి లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు బాధితుడు అయిన న్యాయవాది సిహెచ్ గోపాలరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న అధికారులు ముందస్తు ప్రణాళిక ప్రకారం ట్రాప్ ఏర్పాటు చేసి, లంచం స్వీకరిస్తున్న సమయంలోనే ముగ్గురిని పట్టుకున్నారు. అనంతరం వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకుని, కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. అరెస్టు చేసిన ముగ్గురు సిబ్బందిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, విచారణ కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. జిల్లా కోర్టులో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 వేల ప్రోత్సాహకం

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో ప్రత్యేక ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించింది. ఈ మేరకు 07.08.2026న విడుదలైన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చేనేత కార్మికులకు రూ.25,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా చేనేత వృత్తిలో కొనసాగుతున్న కార్మికులకు ఆర్థిక స్థిరత్వం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. నూలు కొనుగోలు, పనిముట్లు, ఇతర అవసరాల కోసం ఈ సాయం ఉపయోగపడనుంది. అర్హతల విషయానికి వస్తే, 31.12.2025 నాటికి 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగి కనీసం 10 సంవత్సరాలుగా చేనేత వృత్తిలో కొనసాగుతున్న వారు అర్హులు. అలాగే 31.12.2025 నాటికి 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగి కనీసం 5 సంవత్సరాలుగా చేనేత రంగంలో పనిచేస్తున్నవారు కూడా ఈ పథకానికి అర్హులవుతారు. అర్హులైన చేనేత కార్మికులు నిర్దేశిత దరఖాస్తు ఫారాన్ని సంబంధిత కార్యాలయాల్లో సమర్పించాలి. దరఖాస్తులను 31.03.2026 లోపు స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేసి 15.05.2026 లోపు ఆర్థిక సాయం విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. చేనేత రంగానికి ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా కార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.



తెలంగాణ ప్రభుత్వము
చేనేత మరియు జౌళి శాఖ
పత్రికా ప్రకటన

హన్మకొండజిల్లాలోని చేనేత కళాకారులకు తెలియజేయునది, జాతీయ చేనేత దినోత్సవము తేది: 07.08.2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేనేత కళాకారులకు **శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ** రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ అవార్డులు చేనేత కళాకారులకు మరియు చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత మరియు ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడము జరుగును. అవార్డు గ్రహీతలకు రూ.25,000/- నగదుబహుమతి, చేనేత శాలువ, మెమొంటో మరియు మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించడం జరుగును.

**అర్హతలు:** చేనేత కళాకారులూ తేది: 31.12.2025 నాటికి (30) సంవత్సరముల పైబడి వయస్సు కలిగి చేనేత రంగములో (10) సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండవలెను. చేనేత డిజైనర్లు తేది: 31.12.2025నాటికి 25 సంవత్సరముల పైబడి వయస్సు కలిగి చేనేత డిజైన్స్ రంగములో (5) సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండవలెను. పై అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారము నింపి ఈ కార్యాలయానికి తేది:31.03.2026 లోగా సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ హన్మకొండకార్యాలయములోసమర్పించవలెను. తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు. తేది:15.05.2026 లోపు దరఖాస్తు దారుడి ఉత్పత్తిని మగ్గముపై తనిఖీ చేయడం జరుగుతుంది. దరఖాస్తు ఫారము మరియు ఇతర వివరముల కోసం సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ హన్మకొండకార్యాలయమును సంప్రదించగలరు.

సం/-
(యం.విజయలక్ష్మి)
సహాయ సంచాలకులు ,
చేనేత మరియు జౌళి శాఖ,హన్మకొండజిల్లా.


//ఉ.మే.జా.//
అభివృద్ధి అధికారి (చే:జౌ)

# మడికొండలో అగ్నిప్రమాదం

**సమయానికి స్పందించిన పోలీసులు-ఫైర్ సిబ్బంది**
**100 మంది నర్సింగ్ విద్యార్థినులు సురక్షితం**

**మడికొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గభాయ్ దేశముఖ్ మహిళా ప్రాంగణంలో చెట్లకు అగ్నిప్రమాదం సంభవించిన ఘటన కలకలం రేపింది. సమాచారం అందిన వెంటనే మడికొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ తన సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రాంగణంలో ఉన్న చెట్లకు అంటుకున్న మంటలను చిన్న చిన్న కొమ్మలతో ఆర్పేందుకు పోలీసులు మొదట ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. వెంటనే హనుమకొండ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా, అగ్నిమాపక సిబ్బంది ఫైర్ టెండర్‌తో అక్కడికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో మహిళా ప్రాంగణంలో సుమారు 100 మంది నర్సింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థినులు ఉన్నారు. అలాగే మహిళా ప్రాంగణం వెనుకభాగంలో టీజీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ మడికొండ గర్ల్స్ కాలేజీ ఉండటంతో ప్రమాదం మరింత విస్తరించే అవకాశం ఉండేది. అయితే సమయానికి పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా అగ్నిమాపక చర్యలు చేపట్టిన పోలీస్ మరియు ఫైర్ సిబ్బందిని ఉన్నతాధికారులు, స్థానిక ప్రజలు అభినందించారు. సమయోచితంగా స్పందించి ప్రమాదాన్ని నివారించిన అధికారుల చురుకుదనం ప్రశంసనీయమని పేర్కొన్నారు.



# జాతీయ ఆహార భద్రత పథకం కింద కొండూరులో అధిక సాంద్రత పత్తి సాగుపై శిక్షణ కార్యక్రమం

**మామూనూర్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మమునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహకారంతో జాతీయ ఆహార భద్రత పథకం కింద అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన--శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై శాస్త్రీయ పద్ధతులపై ఆసక్తి కనబర్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, హెడ్ డా. ఆర్. అరుణ్ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ విధానంలో పంట కాలం తక్కువగా ఉండటంతో కూలీల ఖర్చు తగ్గడమే కాకుండా యాంత్రీకరణ సులభమవుతుందని చెప్పారు. రైతులు సమయానికి విత్తనం, ఎరువుల నిర్వహణ, నీటి వినియోగంలో సమతుల్యత పాటిస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య ప్రస్తుత దశలో పత్తి పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. విత్తనాల ఎంపిక, సరైన దూరం పాటించడం, సమతుల ఎరువుల వినియోగం, తగినంత నీటి పారుదల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అధిక సాంద్రత పద్ధతిలో పంట త్వరగా పూర్తి కావడంతో రైతులు వెంటనే ఇతర పంటలను వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. దీని వలన పంట మార్పిడి సాధ్యమై నేల సారాన్ని కూడా కాపాడుకోవచ్చని వివరించారు. సస్య రక్షణ విభాగ శాస్త్రవేత్త డా. రాజు గులాబీ రంగు పురుగు (పింక్ బోల్‌వార్మ్) నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. లింగాకర్షక బుట్టలు (ఫెరోమోన్ ట్రాప్స్) వినియోగం, క్రమం తప్పని పర్యవేక్షణ, సమయానికి మందుల పిచికారీ వంటి చర్యలు తీసుకుంటే పురుగు ప్రభావాన్ని తగ్గించవచ్చని సూచించారు. అధిక సాంద్రత సాగు విధానంలో పంట సమానంగా పెరుగుతుండటంతో పురుగు ఉధృతి నియంత్రణ సులభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తల బృందం రైతులు అడిగిన పలు ప్రశ్నలకు శాస్త్రీయ సమాధానాలు అందించారు. రైతులు కేశవరెడ్డి, జితేందర్ మాట్లాడుతూ ఈ పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా తాము అధిక దిగుబడి సాధించి మంచి లాభాలు పొందామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు వ్యవసాయ విస్తీర్ణ అధికారి కావ్య, కేవీకే యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు. అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిని గ్రామాల్లో విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.






జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పేదల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**చెరబండ రాజు కాలనీ వాసులకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అండ**





**వరంగల్, 20ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

భద్రకాళి దేవస్థానం సమీపంలోని చెరబండ రాజు కాలనీ వాసులకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అధికారం ఉందని అభాగ్యులపై అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 60 ఏళ్ల ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసి, గాంధీ మార్గంలో పోరాడి రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. సాధించిన తెలంగాణను అంబేద్కర్ స్ఫూర్తితో దేశానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పది ఏళ్ల పాలనలో 500కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేసి, విదేశీ విద్య వంటి వినూత్న కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజలకు అభివృద్ధి చేరువ చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజాసంక్షేమం పక్కనబెట్టి రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీల అమలు మరిచిపోయిందని ఆరోపించారు. దళితులను దూషించడం, నాయకులపై కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దళితులు గుడిసెలు వేసుకుని జీవించడం తప్పా? అని ప్రశ్నించిన వినయ్ భాస్కర్, పేదలకు నీరు, కరెంట్ నిలిపివేసి, ఇళ్లు కూల్చుతామని బెదిరించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజలకు కనీస హక్కులు ఇచ్చిందని, ఆ హక్కులను కాంగ్రెస్ కాలరాస్తోందని అన్నారు. చెరబండ రాజు కాలనీ వాసులు తమ సమస్యతో తనను కలిసి న్యాయం కోరారని, న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడామని తెలిపారు. అధికార వత్తాసు పలికేవారికి ప్రభుత్వ భూములు కేటాయిస్తుంటే, బండగొట్టి బతికే పేదలకు ఇల్లు ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. ఈ అంశాన్ని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని, కమిషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు కమిషన్ పలు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన కాలనీ వాసులు, బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా తీర్పుతో రెండు సంవత్సరాలు గడిచాయని, ఇప్పుడు పాలకుల నిజస్వరూపం బయటపడుతోందని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చడం కాదు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు పేదల సమస్యలను మనసుతో విని న్యాయం చేయాలని సూచించారు. తనపై చేసిన విమర్శలు నిజమని భావిస్తే రాజీనామా చేయాలని సవాల్ విసిరిన ఆయన, తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం "జనతా గ్యారేజ్"లా పని చేస్తోందని, గులాబీ శ్రేణులు ప్రజల తరఫున ఎల్లప్పుడూ పోరాడుతాయని స్పష్టం చేశారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల తెలంగాణా హిస్టరీ కాంగ్రెస్

## ఫిబ్రవరి 21, 22 తేదీల్లో సెనెట్ హాల్‌లో ఘనంగా నిర్వహణ

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

రెండు రోజుల పాటు జరిగే తెలంగాణా హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు ఫిబ్రవరి 21, 22 తేదీల్లో హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం సెనెట్ హాల్‌లో నిర్వహించనున్నట్లు లోకల్ సెక్రటరీ, విభాగాధిపతి డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు తెలిపారు. ఫిబ్రవరి 21వ తేదీ (శనివారం) ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే తొలి రోజు సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీ సిహెచ్ఈ) చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి హాజరుకానున్నారు. విశిష్ట అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పాల్గొంటారు. అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్ సోషల్ సైన్సెస్ ఆచార్య బి. సురేష్ లాల్, తెలంగాణా హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య జి. వెంకట్ రాజం, పూర్వపు అధ్యక్షులు ఆచార్య జి. సుదర్శన్ రెడ్డి, ఆచార్య ఈ. సుధారాణి, అంకం జయప్రకాశ్ తదితరులు పాల్గొననున్నారు. మొదటి రోజు కార్యక్రమంలో మూడు స్మారక ఉపన్యాసాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటిలో ఆచార్య సరోజినీ రేగాని స్మారక ఉపన్యాసం, ఆచార్య దీపక్ కుమార్ స్మారక ఉపన్యాసం, ఆచార్య ఎ. బొబ్బిలి స్మారక ఉపన్యాసాలు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై పరిశోధనలు, చర్చలు, పత్ర ప్రదర్శనలు ఈ సమావేశాల్లో భాగంగా జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చరిత్రకారులు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించనున్నారు. ఈ రెండు రోజుల కాంగ్రెస్ ద్వారా తెలంగాణ చరిత్రపై మరింత లోతైన అధ్యయనం, చర్చలు సాగుతాయని, యువ పరిశోధకులకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు తెలిపారు.

# హనుమకొండలో అద్భుత కళావేదిక

**పబ్లిక్ గార్డెన్‌లో "చిన్నారుల చిత్ర కళా సంత" -436 మంది బాల కళాకారుల భాగస్వామ్యం**

**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండకు చెందిన ప్రముఖ చిత్రకారిణి డాక్టర్ సాగంటి మంజుల స్థాపించిన "సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ" గత మూడు సంవత్సరాలుగా చిన్నారులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు నిరంతర కృషి చేస్తోంది. ప్రతి నెలా చిత్రకళా పోటీలు నిర్వహిస్తూ, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఉన్న బాలల ప్రతిభను వెలికి తీస్తున్న ఈ అకాడమీ తాజాగా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు "సాగంటీస్ వన్ వీక్ ఆర్ట్ ఛాలెంజ్" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడు రోజుల పాటు రోజుకో అంశాన్ని ప్రకటిస్తూ చిన్నారులకు సవాల్ విసిరారు. ప్రకృతి, పర్యావరణం, కుటుంబ బంధాలు, జాతీయ భావనలు, సామాజిక సందేశాలు వంటి విభిన్న అంశాలపై పిల్లలు ఏడు చిత్రాలు రూపొందించారు. ఈ ప్రక్రియ ద్వారా వారి ఊహాశక్తి, రంగుల వినియోగం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను ప్రోత్సహించే ప్రయత్నం జరిగింది. ఈ ఛాలెంజ్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 436 మంది చిన్నారులు పాల్గొన్నారు. అందులో హనుమకొండ జిల్లాకు చెందిన వారే 170 మంది ఉండటం విశేషం. గ్రామీణ ప్రాంతాల పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ చిత్రాలన్నింటినీ ఒకే వేదికపై ప్రదర్శించేందుకు ఈ నెల 22వ తేదీ ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్లోని నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో "చిన్నారుల చిత్ర కళా సంత" పేరిట భారీ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ సాగంటి మంజుల వెల్లడించారు. పాల్గొన్న ప్రతి చిన్నారికి కండువా, మెడల్, ట్రోఫీ, ప్రశంసాపత్రం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికి గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యమని చెప్పారు. చిన్నారి కళాకారులను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కళాభిమానులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఆశీర్వదించాలని డాక్టర్ మంజుల కోరారు. చిన్న వయసులోనే కళాప్రతిభను ప్రదర్శిస్తున్న ఈ బాలల కోసం ఈ చిత్ర కళా సంత ఒక ప్రేరణాత్మక వేదికగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. హనుమకొండ నగరంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం కళారంగానికి కొత్త ఊపునిచ్చేలా, చిన్నారుల సృజనాత్మక ప్రపంచానికి మరింత విశాలమైన అవకాశాలను తెరచేలా నిలవనుందని నిర్వాహకులు భావిస్తున్నారు.






# హనుమకొండలో చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (ఎడిషన్--2) ఘన ప్రారంభం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య ముఖ్య అతిథులు**





**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

"రూరల్ టు గ్లోబల్ -- క్రాఫ్టింగ్ ఛాంపియన్స్" నినాదంతో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (ఎడిషన్--2) క్రీడోత్సవాన్ని హనుమకొండలోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారుల పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. క్రీడాకారులు ఉత్సాహభరితంగా మార్చ్‌పాస్ట్ నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా వేదికలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు, సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల ద్వారా ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపుతామని వెల్లడించారు. పోటీల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్, ఏసీపీ నర్సింగరావు, సారంగపాణి, ప్రభాకర్ రెడ్డి, కోచ్‌లు, క్రీడాకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చీఫ్ మినిస్టర్స్ కప్--2025 పోటీలు పలు క్రీడా విభాగాల్లో నిర్వహించబడనున్నాయి. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది క్రీడాకారులు పాల్గొనడం విశేషం.

# దేవాదుల మోటార్లు బంద్ -- వరంగల్ రైతుల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం: హరీశ్ రావు ఆగ్రహం



**హన్మకొండ జిల్లా, 20 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట నియోజకవర్గం, గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామంలో ఉన్న దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (దేవన్నపేట పంప్ హౌజ్ 3ఐ31 ఎండబ్ల్యూ, ఫేజ్-3)ను బిఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు తన్నీరు పరిశీలించారు. ఆయనతో పాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేవన్నపేట పంప్ హౌజ్‌లో మూడు మోటార్లు పూర్తిగా నిలిచిపోయినట్టు పేర్కొన్న ఆయన, గోదావరిలో సరిపడా ప్రవాహం ఉన్నప్పటికీ నీటి లిఫ్టింగ్ జరగకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. సమ్మక్క సాగర్ వద్ద వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నప్పటికీ జనగాం, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతాలకు నీరు అందడం లేదని విమర్శించారు. గండి రామారం లిఫ్టులు కూడా నిలిచిపోయాయని తెలిపారు. ఫేజ్-3 పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పూర్తి చేసిందని, రామప్ప నుంచి ఉనికిచెర్ల వరకు 49.5 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం ప్రపంచంలోనే అతిపెద్దదిగా నిలిచిందని చెప్పారు. దేవన్నపేట పంప్ హౌజ్ 155 మీటర్ల లోతులో నిర్మించబడిన ప్రపంచంలోనే లోతైన పంప్ హౌజ్ అని వివరించారు. బిఆర్ఎస్ పాలనలో రూ.7,300 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పైగా పనులు పూర్తిచేశామని తెలిపారు. సమ్మక్క బ్యారేజీ నిర్మాణంతో ఏడాదంతా నీటిని లిఫ్ట్ చేసే విధంగా ప్రణాళిక రూపొందించామని, 25 టీఎంసీల కేటాయింపును 60 టీఎంసీలకు పెంచి 3.17 లక్షల ఎకరాలకు నీరు అందించామని చెప్పారు. మిగిలిన 3 వేల ఎకరాల భూసేకరణ పూర్తి చేసి తగిన నిధులు కేటాయిస్తే మరో 2.40 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చని సూచించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క ఎకరాకు కూడా అదనంగా నీరు అందలేదని, రెండు వందల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. గత ఏడాది మెయింటెనెన్స్ నిధులు ఇవ్వకపోవడంతో మోటార్లు నిలిచిపోయి 60 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని తెలిపారు. రైతులకు జరిగిన నష్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రైతు బంధు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం మాట తప్పుతోందని, యాసంగి బోనస్ ఇస్తారా లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద కాంట్రాక్టర్లకు వేల కోట్లు చెల్లిస్తూ రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని అన్ని మోటార్లను తక్షణమే పూర్తి సామర్థ్యంతో నడపాలని, కనీసం 3.5 లక్షల ఎకరాలకు నీరు అందించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగూర్ల వెంకన్న, ఎర్రోళ్ల శ్రీనివాస్, మర్రి యాదవ రెడ్డి తదితరులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2026-27 విద్యా సంవత్సరానికి బి.ఎడ్ ప్రవేశాల కోసం టీజీ ఎడ్.సెట్ --2026 నోటిఫికేషన్ విడుదల

**హైద్రాబాద్, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

2026--27 విద్యా సంవత్సరానికి బి.ఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఎడ్. సెట్ --2026 నోటిఫికేషన్ విడుదలైనట్లు కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా కళాశాలల్లో బి.ఎడ్ ప్రవేశాలకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. టీజీ ఎడ్ సెట్ (తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ) ను ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటి) విధానంలో నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. పరీక్షకు హాజరుకావాలనుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి తెలిపారు. పరీక్ష షెడ్యూల్, దరఖాస్తు తేదీలు, అర్హత ప్రమాణాలు, పరీక్ష ఫీజు, సిలబస్ తదితర వివరాలు నోటిఫికేషన్‌లో స్పష్టంగా ఇవ్వబడ్డాయని చెప్పారు. అభ్యర్థులు నోటిఫికేషన్‌ను పూర్తిగా పరిశీలించి గడువులోపు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బి.ఎడ్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించబడతాయి. పరీక్షను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. అభ్యర్థులు అధికారిక ప్రకటనలపై దృష్టి ఉంచి, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని సమయానికి దరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్ సూచించారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల శతావధాన మహోత్సవం

**ఎ.ఐ. యుగంలో ఏకాగ్రత, సాహిత్య పాండిత్యాలకు ప్రతీకగా ఘన వేడుకలు**



**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఎ.ఐ. యుగంలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సాహిత్య పాండిత్యాలకు ప్రతీకగా నిలిచే అవధాన ప్రక్రియకు కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక కానుంది. విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం మరియు వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో మూడు రోజుల పాటు "శతావధానం" మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. విశ్వవిద్యాలయ అతిథి గృహంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పాలక మండలి సభ్యులు, తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డా. చిర్రా రాజు ఈ విషయాలను వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 100 మందికి పైగా ప్రశ్నికులు పాల్గొననున్న ఈ మహోత్సవం సాహిత్యాభిమానులకు అరుదైన అనుభూతిని అందించనుందని తెలిపారు. ఫిబ్రవరి 22న జరిగే ప్రారంభ సభకు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరవుతారు. విశిష్ట అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పాల్గొంటారు. అతిథులుగా శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి, హనుమకొండ శాసన సభ్యులు నాయని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొననున్నారు. అవధాన విద్యా వికాస్ పరిషత్ అధ్యక్షులు మరుమముల దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ, మూడు రోజుల కార్యక్రమ వేదికకు "బమ్మెర పోతన ప్రాంగణం" అని నామకరణం చేసినట్లు తెలిపారు. తెలంగాణ భక్తికవితా మహాకవి బమ్మెర పోతనకు నివాళిగా ఈ పేరును నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే సభా వేదికలకు ప్రాంతీయ పాండిత్య ప్రముఖులు పాల్కురికి సోమనాథుడు, కోవెల సుప్రసన్న, ఇంద్రపు కిషన్ రావు, చిలకమర్రి రామానుజాచార్యులు పేర్లతో వేదికలను నామకరణం చేసినట్లు వెల్లడించారు. అవధాన ప్రియుడు చేపురి శ్రీరామ్ మాట్లాడుతూ, విద్యార్థులు రేపటి అవధానులుగా తీర్చిదిద్దుకోవడానికి ఈ వేదిక ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కాకతీయ సామ్రాజ్యంలో అవధాన ప్రక్రియ పాండిత్యానికి ప్రధాన చిహ్నంగా నిలిచిందని గుర్తుచేశారు. విభాగాధిపతి డా. మామిడి లింగయ్య విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ప్రముఖులు గిరిజా మనోహర్ బాబు, గట్టు మహేష్ బాబు, ఆచార్య మామిడాల ఇస్తారి, నరుమంచి అనంత కృష్ణ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. పత్రికా సమావేశంలో డా. కర్రే సదాశివ, అక్కెర కరుణా సాగర్, జీడికంటి శ్రీనివాస మూర్తి, వెలుగు ప్రభాకర్, గొట్టి ముక్కుల గోపాలరెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శతావధాన మహోత్సవం తెలుగు సాహిత్య వైభవాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రదర్శించడంతో పాటు, యువతలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సృజనాత్మకతను పెంపొందించే వేదికగా నిలవనుంది.

# బాలల హక్కుల పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ పర్యటన**






**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

బాలల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని, మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం, రక్షణ చర్యల అమలును సమీక్షించింది. హనుమకొండ శ్రీనివాస నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్) పొందుతున్న పిల్లలు మరియు ప్రీ-స్కూల్ విద్యార్థులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాలను గమనించి పిల్లలతో ముచ్చటించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రాన్ని సందర్శించి మేధో వికలాంగత కలిగిన బాలబాలికల సంరక్షణ, పునరావాసం, ప్రత్యేక విద్యా విధానాల అమలు తీరును సమీక్షించారు. వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు, థెరపీ సెషన్లు, జీవన నైపుణ్యాల శిక్షణ, పోషకాహారం, వైద్య పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. కంచరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్యతో కలిసి సందర్శించి నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ, కాంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సిఎల్ఎంసి) సేవలపై సమీక్షించారు. ఈ పర్యటనలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ, డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్. ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, బాలల సంరక్షణ సంస్థల్లో సురక్షిత, బాలహిత, సమగ్ర వాతావరణం నెలకొల్పేందుకు కమిషన్ కట్టుబడి ఉందని కంచర్ల వందన గౌడ్ పునరుద్ఘాటించారు.

# హిందూపురంలో సొంత ఇంటి నిర్మాణానికి బాలకృష్ణ భూమి పూజ

**వనం కాలనీలో 81 సెంట్ల స్థలంలో ఇంటి నిర్మాణం**
**పూజా కార్యక్రమంలో అర్ధాంగి వసుంధరతో కలిసి పాల్గొన్న బాలయ్య**
**ఇకపై హిందూపురమే తన కేరాఫ్ అడ్రస్ అని వెల్లడి**



**హిందూపురం, జై భీమ్ న్యూస్**

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన నియోజకవర్గంలో సొంత ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని వనం కాలనీలో శుక్రవారం ఆయన సతీమణి వసుంధరతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో ఆయన హిందూపురంలోనే శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకోబోతున్నట్లు స్పష్టమైంది. హిందూపురం నుంచి 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ, ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉంటూ నియోజకవర్గ కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్నారు. దీంతో, ఆయన నియోజకవర్గానికి అందుబాటులో ఉండటం లేదంటూ ప్రతిపక్షాల నుంచి తరచూ విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శలకు చెక్ పెట్టే ఉద్దేశంతోనే బాలకృష్ణ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. హిందూపురం పట్టణ సమీపంలోని వనం కాలనీలో 81 సెంట్ల విస్తీర్ణంలో ఈ ఇంటిని నిర్మించనున్నారు. భూమిపూజకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా, ఇకపై హిందూపురమే తన కేరాఫ్ అడ్రస్ అవుతుందని బాలకృష్ణ తన సన్నిహితులతో అన్నట్లు సమాచారం. సొంత ఇంటి నిర్మాణంతో నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువ కావాలని, వారితో మమేకం కావాలని ఆయన భావిస్తున్నారు.

# గంజాయి కేసులో వైసీపీ ఎంపీటీసీ అరెస్ట్

**వైసీపీ ఎంపీటీసీ నగేశ్ బాబును అరెస్ట్ చేసిన జగ్గంపేట పోలీసులు**
**220 కేజీల గంజాయిని తరలిస్తున్న కేసులో నగేశ్ బాబు నిందితుడు**
**ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన వైనం**

**భీమిలి, జై భీమ్**

గంజాయి కేసులో విశాఖ జిల్లా భీమిలి మండలం దాకమర్రికి చెందిన వైసీపీ నేత, ఎంపీటీసీ నగేశ్ బాబును కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో ఆయనపై కేసు నమోదైంది. పరారీలో ఉన్న ఆయనను పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడికి నగేశ్ బాబు అనుచరుడనే ప్రచారం జరుగుతోంది. గత ఏడాది సెప్టెంబర్ లో 220 కేజీల గంజాయిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయన పరారయ్యాడు. ఈ కేసులో ఆయన ఏ-8గా ఉన్నాడు. ఈరోజు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.

# పింగిళి విద్యార్థినిలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి!

**ప్రొఫెసర్ చంద్రమౌళి పిలుపు**






**హన్మకొండ, 20 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల (ఆటోనోమస్)లో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినిల కోసం 15 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం "ఫినిషింగ్ స్కూల్ ఫర్ ఎంప్లాయబిలిటీ" ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐసీటీ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, కార్పొరేట్ మరియు ప్రభుత్వ రంగాలలో ఉన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన నైపుణ్యాలను ఈ శిక్షణా కార్యక్రమం అందిస్తుందని తెలిపారు. విద్యార్థినిలు కేవలం ఉద్యోగాలు కోరుకునే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ప్రేరణనిచ్చారు. వ్యవస్థాపకులుగా, చురుకైన ఉద్యోగులుగా ఎదగడానికి ఈ శిక్షణ ఒక బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని విద్యార్థినిలు శ్రద్ధతో, అప్రమత్తంగా శిక్షణను స్వీకరించాలని సూచించారు. కామర్స్ విభాగాధిపతి డా. ఎ. సారంగపాణి శిక్షకుల సూచనలను జాగ్రత్తగా గ్రహించి వాటిని ఆచరణలో పెట్టాలని అన్నారు. టీఎస్‌కేసీ కోఆర్డినేటర్, ఇంగ్లీష్ విభాగాధిపతి పి.డి. సుజాత ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్‌ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఐసీటీ అకాడమీ శిక్షకులు పాషా, సరోజ్‌బాలా తకూర్ కార్యకలాపాల ఆధారిత సెషన్ల ద్వారా విద్యార్థినిలలో ఉత్సాహాన్ని నింపారు. ఈ శిక్షణలో కోర్ స్కిల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ప్లేస్‌మెంట్ మద్దతు అంశాలను సమగ్రంగా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఇన్ఫోసిస్ ఫౌండేషన్ విద్య, ఉపాధి అవకాశాల మధ్య వారధిగా నిలుస్తోందని, ఈ కార్యక్రమం ద్వారా పింగిళి కళాశాల విద్యార్థినిల భవిష్యత్తుకు కొత్త దారులు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైసీపీ ఎమ్మెల్సీ సవాల్ కు మంత్రి సుధారాణి కౌంటర్

**దేవుడి ఫొటోలతో మండలిలో వైసీపీ సభ్యుల ఆందోళన**
**బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో వెళ్లినట్టు చూపిస్తే రాజీనామా చేస్తాననన్న మాధవరావు**
**వీడియోను బయటపెట్టిన సంధ్యారాణి**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వెంకటేశ్వరస్వామి ఫొటోలు పట్టుకుని చెప్పులు, బూట్లతో ఆందోళన చేపట్టడంపై కూటమి నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు. చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫొటో లేదా వీడియో చూపిస్తే ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సంధ్యారాణి వైసీపీ సభ్యులు చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. "స్వామి వారి ఫొటోలను ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గం. ఒకరు తలకిందులుగా పట్టుకున్నారు, ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారు. వీళ్లకు దేవుడంటే భయం, భక్తి లేవు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. వికృత చేష్టలతో స్వామివారిని అవమానించడం కలచివేస్తోంది" అని విమర్శించారు. మాధవరావు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



## రష్మికతో వివాహం కానందుకు రక్షిత్ బాధపడటం లేదు: నటుడు ప్రమోద్

రష్మిక తమను పెళ్లికి పిలవదని తమకు తెలుసని ప్రముఖ నటుడు ప్రమోద్ శెట్టి అన్నారు. రష్మికకు నటుడు రక్షిత్ శెట్టితో గతంలో నిశ్చితార్థం జరిగింది. అయితే వివాహం జరగకుండానే వీరిద్దరు విడిపోయారు. ఈ నేపథ్యంలో రక్షిత్ శెట్టి సన్నిహితుడు ప్రమోద్ రష్మిక, విజయ్ దేవరకొండ వివాహంపై స్పందించారు. తనకు ఆహ్వానం అందలేదని, అందితే వెళతానని చెప్పారు. అయితే వారి వివాహానికి తనను, రక్షిత్ శెట్టిని ఆహ్వానిస్తారని వేచి చూడటం లేదని తెలిపారు. రష్మికకు ఆహ్వానించే ఉద్దేశం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. రక్షిత్ శెట్టి ప్రస్తుతం సినిమా పనుల్లో బిజీగా ఉన్నారని వెల్లడించాడు. రష్మికతో వివాహం జరగనందుకు రక్షిత్ బాధపడటం లేదని పేర్కొన్నారు. చాక్లెట్ తింటూ అదే విషయం గురించి ఆలోచించడానికి అతనేం పిల్లవాడు కాదన్నారు. ఈ విషయం ఆయన సన్నిహితులందరికీ తెలుసని చెప్పారు. ఈ నెల 26న విజయ్ దేవరకొండ, రష్మికల వివాహం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ వేదికగా జరగనున్నట్టు తెలుస్తోంది.

## గన్నవరం విమానాశ్రయంలో జగన్ తో సినీ నటుడు బ్రహ్మానందం

**గన్నవరం విమానాశ్రయంలో ఒకరికొకరు తారసపడ్డ జగన్, బ్రహ్మానందం**
**ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్న వైనం**
**గన్నవరం నుంచి బెంగళూరుకు వెళ్లిపోయిన జగన్**



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం కలిశారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. బెంగళూరుకు వెళ్లేందుకు జగన్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒక పని మీద గన్నవరం చేరుకున్న బ్రహ్మానందం ఎయిర్ పోర్టులోనే ఉన్నారు. ఇద్దరూ ఒకరికొకరు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. బ్రహ్మానందం యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## చెన్నై నగరాన్ని చాలా మిస్ అవుతున్నాను: ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు. ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు. దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే. వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న ఒక జంట కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది.



# మానస వారణాసి అదృష్టం మామూలుగా లేదే!

వెండితెరపై హీరోయిన్ గా కనిపించాలంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు .. అదృష్టం కూడా ఉండాలి. ఎందుకంటే ఎంతటి గ్లామర్ ఉన్నప్పటికీ .. టాలెంట్ ఉన్నప్పటికీ .. స్టార్ డమ్ దక్కడం అంత తేలికగా జరగదు. చాలామంది హీరోయిన్స్ తమ సినిమా హిట్ అయితే చాలు, తమ మార్కెట్ .. పారితోషికం పెరిగిపోతుందని అనుకుంటారు. కానీ సినిమా హిట్ అయినా ఒక్కోసారి ఆ క్రెడిట్ ఎవరి ఎకౌంటులోకో వెళ్లిపోతూ ఉంటుంది. అందుకే అంటారు అదృష్టం కూడా ఉండాలని. హీరోయిన్స్ ఒకప్పటి మాదిరిగా తెరపై ఎక్కువ కాలం పాటు రాజ్యం చేసే పరిస్థితి లేదు. అందువలన ప్రతి సినిమా వాళ్లకి చాలా విలువైనదిగానే కనిపిస్తూ ఉంటుంది. హిట్ అయిన సినిమాతో మరింత పాప్యులర్ కావాలనే కోరుకుంటూ ఉంటారు. అయితే ఒక్కోసారి మొదటి ప్రయత్నం నిరాశపరిచినా, రెండో ప్రయత్నంతో దశ తిరిగిపోతూ ఉంటుంది. అలాంటి అందాల నాయికల జాబితాలో తాజాగా మానస వారణాసి పేరు కూడా చేరిపోయింది. మానస వారణాసి తెలంగాణ అమ్మాయి. అనేక అందాల పోటీలలో బహుమతులు గెలుచుకున్న నాజూకు నాయిక. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తరువాత అంతా ఈ బ్యూటీని గురించే మాట్లాడుకుంటున్నారు. పొన్నాగి పూలతో పోతబోసినట్టు .. తామర రేకులతో రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరి పేరు ఇప్పుడు యూత్ జపించే మధురమైన మంత్రమైపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో గట్టిపోటీలేదు. ఇలాంటి సమయంలో ఎంట్రీ ఇవ్వడం ఈ భామకి కలిసొచ్చే విషయం. యంగ్ హీరోలంతా తమ ప్రాజెక్టుల కోసం ఇప్పుడు ఈ బ్యూటీని రికమెండ్ చేస్తున్నట్టుగా టాక్. సౌందర్యానికి సరైన అర్థంలా కనిపించే మానస వారణాసి, ముమ్ముందు మరెన్ని మహిమలు చేస్తుందో చూడాలి.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM